క్లుప్తంగా

కేంద్ర బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న రూరల్ సీఐ, కేంద్ర బలగాలు

ప్రొద్దుటూరు క్రైం : మండలంలోని రామాపురం, నరసింహాపురం, కొత్తపేట గ్రామాల్లో రూరల్ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జరగబోయే సార్వత్రి ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐలు శివప్రసాద్, చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక మైదుకూరు రోడ్డులోని ఎస్‌పీజీ చర్చి వద్ద బుధవారం మే డే సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బైక్ మెకానిక్‌ల సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాతలు స్వచ్ఛంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. సమావేశంలో ప్రీ మ్యాక్స్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ రాజేంద్ర, మెకానిక్‌లు చంద్ర, శివ, బాబు పాల్గొన్నారు.

రాచమల్లు కుమార్తె ప్రచారం



ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతున్న పల్లవి

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి కుమార్తె పల్లవి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు పిట్టా బాలాజీ, గరిశపాటి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

నాగాయపల్లెలో..



ప్రచారంలో రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు మండల పరిధిలోని నాగాయపల్లె గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటా తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. జగనన్న పాలనలో ప్రజలందరికీ మేలు జరిగిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, షరీఫ్, నశ్యం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, బీజేపీ ప్రచారం



వేల్పుచర్లలో ప్రచారంలో టీడీపీ నాయకులు

జమ్మలమడుగు : కడప పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి ముద్దనూరు మండలం వేల్పుచర్లలో, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి కొండాపురంలో ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

జమ్మలమడుగు..

ముందడుగు

పాఠశాలలకు కొత్త కళ వచ్చింది. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయిలో విద్య లభిస్తోంది. వీధి ముంగిటే సచివాలయం కొలువు దీరింది. ప్రజా సమస్యలకు పరిష్కారం దొరికింది. అటు పక్కనే ఆర్బీకే కేంద్రం ఏర్పడింది. రైతులకు అవసరమైన వాటిని అందిస్తోంది. అక్కడే విలేజ్ హెల్త్ క్లినిక్ వెలిసింది. ప్రజల జబ్బులను నయం చేస్తోంది. ఆలయాలకు శోభ చేకూరింది. ప్రశాంత వాతావరణం నెలకొంది. ఇవన్నీ ప్రతి గ్రామంలోనూ దర్శనమిస్తున్నాయి. వెరసి ప్రగతి 'పల్లె'వించింది. సంక్షేమం వెల్లివిరిసింది. ప్రజలకు ఆనందం చేకూరింది.



జమ్మలమడుగు ఎంపీడీఓ కార్యాలయ భవనం

- రూ.కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రతి గ్రామానికి నూతన హంగులు
- ప్రజలకు స్థానికంగానే అన్ని సౌకర్యాలు

జమ్మలమడుగు : జమ్మలమడుగు వెలిగిపోతోంది. మున్సిపాలిటీతోపాటు మండలం అభివృద్ధిలో దూసుకెళ్తోంది. ప్రతి గ్రామంలో ప్రగతి కనిపిస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోంది. ప్రజల ముంగిటకే పాలన తీసుకొచ్చింది. ఉన్న ఊర్లోనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. దీంతో స్థానికంగానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అలాగే అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. దీంతో ప్రజలు తమ ఆర్థిక పరిస్థితుల నుంచి గట్టెక్కి నిలదొక్కుకునే పరిస్థితి ఏర్పడింది.

గ్రామ స్వరాజ్యం దిశగా..



గొరిగేనూరు గ్రామ సచివాలయ భవనం

గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. ఇందుకోసం గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసింది. గతంలో ఏ చిన్న పని, కుల, ఆదాయ, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. అక్కడ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి ఉండేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక సచివాలయం ఏర్పాటు చేసింది. దీంతో స్థానికులు మండల కేంద్రానికి వెళ్లకుండానే అన్ని రకాల సేవలు పొందుతున్నారు. మండలంలో 11, మున్సిపాలిటీ పరిధిలో 10 సచివాలయాలు ఏర్పాటు చేశారు. ప్రతి సచివాలయానికి నూతన భవనాన్ని రూ.42 లక్షలతో నిర్మించారు.

రైతులకు అండగా ఆర్బీకేలు



ఉప్పలపాడులోని రైతు భరోసా కేంద్రం

రైతులకు ఆర్బీకేలు అండగా నిలుస్తున్నాయి. గతంలో ఎరువులు, విత్తనాల కోసం వారు తీవ్ర ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా 13 ఆర్బీకే కేంద్రాలు ఉన్నాయి. వాటిలో రైతులకు నాణ్యమైన విత్తనాలతోపాటు ఎరువులను ప్రభుత్వ ధరలకే అందజేస్తున్నారు. పంట నష్టం జరిగినప్పుడు ఆర్బీకే సిబ్బంది ప్రభుత్వానికి తెలియపరచి ఇన్‌పుట్ సబ్సిడీ, పరిహారం రైతుల ఖాతాల్లో పడే విధంగా చేస్తున్నారు. ఒక్కో ఆర్బీకే కేంద్రం భవనాన్ని రూ.22 లక్షలతో నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు ఉప్పలపాడు, పి.బొమ్మెపల్లి, సున్నపురాళ్లపల్లె, పెద్దదండ్లూరు గ్రామాలలో పూర్తి కాగా, మరో 7 ఆర్బీకేలు 90 శాతం పూర్తి అయ్యాయి.

నూతన పోలీస్‌స్టేషన్ భవనం



జమ్మలమడుగు అర్బన్ పోలీస్‌స్టేషన్ భవనం

పట్టణంలో ఎప్పుడో బ్రిటిష ప్రభుత్వ కాలం నుంచి ఉన్న పోలీసుస్టేషన్ భవనం శిథిలావస్థకు చేరుకుంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కోటి రూపాయలు వెచ్చించి తాడిపత్రి రహదారిలో అన్ని హంగులు, ఆధునిక సౌకర్యాలతో కూడిన అర్బన్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణం పూర్తి చేశారు.

అర్బన్ హెల్త్‌సెంటర్, హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణం



జమ్మలమడుగులోని అర్బన్ హెల్త్‌సెంటర్ భవనం

పట్టణంలో స్థానిక ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ పేరుతో నూతన భవనాలు నిర్మించింది. ఇంటింటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను వైద్య సిబ్బంది తెలుసుకుని రికార్డులు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో డాక్టర్‌తోపాటు మరో 8 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారు. మండల పరిధిలో 3 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు పూర్తి కాగా, మరో 7 భవనాలు 90 శాతం పనులు పూర్తి అయ్యాయి.

సీసీ రోడ్లు, కాలువలు ఏర్పాటు




భాగ్యనగర్‌లో నిర్మించిన సీసీ రోడ్డు

పట్టణ, మండల పరిధిలో రూ.17 కోట్లతో కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. పట్టణంలోని లక్ష్మీనగర్, భాగ్యనగర్ కాలనీతోపాటు మండలంలోని మోరగుడి, గూడెంచెరువు తదితర గ్రామాలలో రోడ్ల నిర్మాణం చేపట్టారు. భాగ్యనగర్ కాలనీలో కాలువలు లేక రోడ్లపైనే నీరు నిల్వ ఉండేది. ప్రస్తుతం ఆ సమస్య పూర్తిగా పరిష్కారం అయింది.

భవనాలు ఆధునికీకరణ

ప్రభుత్వ భవనాలను ఆధునికీకరణ చేశారు. శిథిలావస్థకు చేరుకున్న వాటికి మరమ్మతులు చేసి నూతన శోభ తీసుకు వచ్చారు. మూడు భవనాలకు దాదాపు కోటి రూపాయల వరకు వెచ్చించారు. పట్టణంలోని ఆర్డీఓ, తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల భవనాలకు మరమ్మతులు చేసి, ప్రత్యేక ఆకర్షణ తీసుకు వచ్చారు.

ఆలయం సుందరీకరణ



జమ్మలమడుగులోని నారాపురస్వామి ఆలయం

పట్టణంలో నారాపురస్వామి దేవాలయానికి సుందరీకరణ పనులు చేపట్టారు. వందల ఏళ్ల నాటి ఈ ఆలయాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి టీటీడీలో చేర్పించారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కోటి రూపాయలతో ఆధునికీకరణ పనులు చేపట్టారు. నూతన రక్షణ గోడ, చుట్టూ సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఏటా వైశాఖ మాసంలో నారాపుర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో పురవీధుల మీదుగా రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకోసం ఆలయం చుట్టూ సిమెంట్ రోడ్డు నిర్మించారు.

ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆర్యవైశ్యులు, భావసార క్షత్రియులు, వ్యాపారస్తులతో మెయిన్ బజార్‌లోని కోదండరామస్వామి కల్యాణ మండపంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేలుగా, కార్పొరేషన్ డైరెక్టర్లుగా, టీటీడీ సభ్యులుగా అవకాశం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇలా చాలా మందికి రాజకీయ అవకాశాలు కల్పించారన్నారు. ప్రస్తుతం జమ్మలమడుగు ప్రాంతం చాలా ప్రశాంతంగా ఉందన్నారు. గతంలో ఉన్న వారు రాక్షసులుగా ప్రవర్తించి, ఎప్పుడు ఏమి జరుగుతుందో ప్రజలు భయపడే పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎటువంటి దౌర్జన్యాలు లేకుండా ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత వర్గాల ప్రజలకు ప్రతి ఏడాది ఈబీసీ నేస్తం ద్వారా15 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ఇంటింటికీ ఉద్యోగం ఇస్తామన్నారు. లేనిపక్షంలో నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భృతి కింద ఐదేళ్లకు లక్షా 20 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. చంద్రబాబు నాయుడు అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉన్నది లేనట్లు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అమలు కాని హామీలు ఇస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సేవా భావంతో రాజకీయాలలోనికి రావడం జరిగిందన్నారు. బీజేపీకి ఓటు వేస్తే నిరుపయోగమే అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ప్రజలలోనే ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడం జరుగుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆర్యవైశ్యులు, భావసార క్షత్రియులు, వ్యాపారస్తుల పాత్ర ఎంతో ఉందన్నారు. వారికి ఎటువంటి అవసరాలు ఉన్నా పరిష్కరించటానికి తాము ప్రత్యేక చర్యలను తీసుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, వార్డు కౌన్సిలర్లు గౌరీనాథ్, పోచిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ప్రబోధ సేవా సమితి మద్దతు



ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిచే మంగళవారం త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తామంతా వైఎస్సార్‌సీపీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు కమిటీ సభ్యులు సుధీర్‌కుమార్‌రెడ్డి, తేజా రెడ్డి, సురేంద్రరెడ్డి, మౌనిక, వెంకటరెడ్డి, అమరావతి, సుప్రజ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం

జమ్మలమడుగు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆయన మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లి తదితర ప్రాంతాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హులందరికీ పథకాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. పొరపాటున టీడీపీకి ఓటేస్తే ఈ పథకాలను నిలిపివేస్తారని పేర్కొన్నారు.



పెద్దముడియం : సుద్దపల్లెలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

పెద్దముడియం : వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డి పోటీ చేస్తున్నామని, తమ పార్టీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేసి తమను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కోరారు. ఆయన మండలంలోని సుద్దపల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నపురెడ్డి శివారెడ్డి, గిరిధర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సి.సుధాకర్ రెడ్డి, సి.వెంటేశ్వరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, విశ్వనాథరెడ్డి, తులసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, సుధీర్ రెడ్డి, భరత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, అచ్యుతరామిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ పరిధి కడప రోడ్డులోని 6వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతి ప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి (బ్యాటరీ ఎలక్ట్రికల్), బాలఅంకిరెడ్డి, బాలుడు, శివశంకర్‌రెడ్డి, బీసీ సంఘం నేత వీరయ్య, సంజీవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు పెద్దపీట

ఎర్రగుంట్ల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముస్లిం మైనార్టీలకు పీట వేశారని జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరీముల్లా తెలిపారు. తిప్పలూరు గ్రామంలో ఎర్రగుంట్ల పట్టణం ముస్లిం మైనార్టీలు, మత గురువులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యూసోబ్, గౌస్ మొహిద్దీన్, అస్తుబాయ్ మస్తాన్, హుస్సేన్‌వలీ, ఫక్రుద్దీన్, ఖాదర్‌వలి, అమీర్ బాషా, అన్వర్‌బాషా, మాబు, ఖాసీం, రహంతుల్లా, తిప్పలూరు మైనార్టీ నాయకులు పట్టా షరీఫ్, అలీ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : వైఎస్సార్‌సీపీ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి కోరారు. మైలవరం మండల పరిధిలోని నార్జంపల్లి, తొర్రివేముల గ్రామాల్లో ఎంపీపీ చేరెడ్డి సావిత్రి, జెడ్పీటీసీ మహాలక్ష్మితో కలసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రామసుబ్బారెడ్డి, బాలకొండయ్య, సర్పంచ్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, డాక్టర్ అగస్టీన్, మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వర్‌రెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, రామాంజనేయ యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, చేనేత నాయకుడు బడిగించల చంద్రమౌళి, పెద్ద ఖాదరయ్య, చిన్న ఖాదరయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

ముద్దనూరు : వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కోరారు. మండలంలోని శెట్టివారిపల్లె, కోడిగాండ్లపల్లె, కమ్మవారిపల్లె గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, చెన్నకేశరెడ్డి, వెంకటరెడ్డి, కృష్ణానాయక్, చిరంజీవి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



ఎర్రగుంట్ల : ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి



మైలవరం మండలంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎర్రగుంట్ల : తిప్పలూరులో ప్రచారం నిర్వహిస్తున్న ముస్లిం మైనార్టీలు

రోడ్లు.. తీరిన ఇక్కట్లు





పగిడాల - అర్కటవేముల రోడ్డు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎక్స్‌ట్రనల్ ఎయిడెడ్ ప్రాజెక్టు (ఈఏపీ) నిధుల ద్వారా పలు గ్రామాలను అనుసంధానిస్తూ కొత్త రోడ్లను నిర్మించారు. టీడీపీ ప్రభుత్వ హయాం నుంచి అధ్వానంగా ఉన్న చాలా రోడ్లను ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్మించింది. మైదుకూరు రోడ్డు నుంచి ఉప్పరపల్లె గ్రామానికి 1.7 కిలోమీటర్లు రూ.54 లక్షలతో, మైదుకూరు రోడ్డు నుంచి బొజ్జవారిపల్లె గ్రామానికి 1.3 కిలోమీటర్లు రూ.78 లక్షలతో, తాళ్లమాపురం నుంచి కేసీ కెనాల్ వరకు 1.5 కిలోమీటర్లు రూ.90 లక్షలతో సిమెంటు రోడ్డు, కల్లూరు -రేగుళ్లపల్లె వద్ద వద్ద 2.5 కిలోమీటర్లు రూ.1.5 కోట్లతో రోడ్డు, శంకరాపురం- చిన్నశెట్టిపల్లె గ్రామాల మధ్య 7.5 కిలోమీటర్లు రూ.4.90 కోట్లతో రోడ్డు, పెద్దశెట్టిపల్లె-కాకిరేణిపల్లె గ్రామాల మధ్య 6 కిలోమీటర్లు రూ.3.60 కోట్లతో రోడ్డు, నక్కలదిన్నె - కొర్రపాడు గ్రామాల మధ్య 3.3 కిలోమీటర్లు రూ.72 లక్షలతో రోడ్డు, పగిడేల - అర్కటవేముల మధ్య 4.5 కిలోమీటర్లు రూ.1.90 కోట్లతో రోడ్డు, అయ్యవారిపల్లె - గాదెగూడూరు గ్రామాల మధ్య 1.8 కిలోమీటర్లు రూ.43లక్షలతో రోడ్డు, దువ్వూరు-వాసుదేవపురం గ్రామాలకు 1.7 కిలోమీటర్లు రూ.54లక్షలతో రోడ్డు, సోములవారిపల్లె - ఆర్టీపీపీ రోడ్డు వరకు 2.6 కిలోమీటర్లు రూ.86లక్షలతో రోడ్డు వేశారు. దీంతో ప్రజలకు ఇక్కట్లు తీరాయి.



కూలూరు - టంగుటూరు రోడ్డు



క్లుప్తంగా

టీబీ శానిటోరియంలో సోలార్ సిస్టం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వనాథరెడ్డి

కాశినాయన: మండలంలోని అమగంపల్లె టీబీ శానిటోరియంలో సెల్‌కాల్ సోలార్ ఫౌండేషన్ నిర్వాహకులు రూ.40 లక్షలతో ఉచితంగా సోలార్ సిస్టంను ఏర్పాటు చేశారు. అలాగే కడప బిషప్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో ఆసుపత్రిలోని గదులను ఆధునీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరువిశ్వనాథరెడ్డి హాజరై మాట్లాడుతూ 2001లో టీబీ శానిటోరియాన్ని బిషప్ ప్రారంభించారని తెలిపారు. ఈ ఆస్పత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్యం అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆస్పత్రికి క్లాస్–1 కాంట్రాక్టర్ మల్లికార్జునరెడ్డి రూ.లక్ష విలువ చేసే పరుపులను అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫాదర్లు బాలాజీరాజు, దేవదాస్, విజయభాస్కర్, టీబీ ఆస్పత్రి నిర్వాహకురాలు సిస్టర్ అన్నైదావీస్, సర్పంచ్ సౌమ్యదీప్తి, మల్లికార్జునరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేయండి



సోమిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న రసూల్, సర్పంచ్ అమీర్‌బాషా

బ్రహ్మంగారిమఠం: రాష్ట్ర నూర్‌భాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం దిరసవంచ పంచాయతీ సర్పంచ్ అమీర్‌బాషాతో కలిసి రాజుపేట, సోమిరెడ్డిపల్లె, పలుగురాళ్లపల్లె, బి.మఠం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లడుతూ గత ప్రభుత్వాలు నూర్‌భాషా కులస్తులను పట్టించుకోలేదని విమర్శించారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత నూర్ భాషా కులస్తులను ఆదుకున్నారని కొనియాడారు. నూర్‌భాషా కులస్తులకు సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి కుటుంబం జగనన్నను సీఎంగా చేసుకోవాలని తెలిపారు.

నేడు ప్రచారం

దువ్వూరు: దువ్వూరు మండలంలోని బయనపల్లె, నారాయణపల్లె గ్రామంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గోపవరం: మండలంలోని టీ.సండ్రపల్లె సచివాలయం పరిధిలోని ఎస్.రామాపురం, కొత్తరేకలకుంట, మీరబ్దుల్లాయపల్లె గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపవరం మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రచారంలో పాల్గొంటారన్నారు.

సమస్యలకు స్వస్తి.. అభివృద్ధితో దోస్తీ

అభివృద్ధితో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి. దశాబ్దాలుగా దిగాలుగా ఉన్న గ్రామాలకు గ్రహణం వీడింది. ఇన్నాళ్లు నష్టాలతో కన్నీటి సాగు చేస్తున్న అన్నదాతను ఆర్బీకే ఆదుకుంది. ఆధునిక సౌకర్యాలతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పల్లె బడులు నిలబడ్డాయి. భావితరాలు బంగారు భవితే లక్ష్యంగా నాడు– నేడు పేరుతో అన్ని హంగులతో రూపుదిద్దుకున్నాయి. గత పాలకులు ఆరోగ్యశ్రీని అంపశయ్యపై ఎక్కించారు. ఈ అధ్వాన్న పరిస్థితులను చక్కబెడుతూ ఈ ఐదేళ్లలో నాడు–నేడు పేరుతో వైద్య రంగాన్ని బలోపేతం చేశారు. అన్ని రంగాలను వందల కోట్లతో అభివృద్ధి చేశారు. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అన్ని చోట్ల సంక్షేమం విరబూసింది.

- అన్నిరంగాల్లో చాపాడు మండలం ముందడుగు
- ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి
- చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి
- గ్రామీణ రహదారులకు మహర్దశ

చాపాడు: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఉన్న చాపాడు మండలం 2009లో జరిగిన నియోజకవర్గ పునర్విభజనలో మైదుకూరు నియోజకవర్గంలో కలిసింది. 2019–24లో మండలంలోని 22 పంచాయతీలలో అన్ని విధాలుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు 15 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రజలకు అవసరమైన అన్ని రకాలుగా అభివృద్ధి జరిగింది.



లక్ష్మీపేటలో ప్రభుత్వ పాఠశాల

మారిన పాఠశాలలు రూపురేఖలు

నాడు–నేడు ద్వారా మండల వ్యాప్తంగా 46 ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఫేజ్–1లో రూ.4.12 కోట్లతో 26, ఫేజ్–2లో రూ.5.17 కోట్లతో 26 ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థ దశలో కార్పొరేట్ స్కూల్‌లకు ధీటుగా అభివృద్ధి చెందాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని రకాలైన మౌలిక వసతులతో పాఠశాలలు రూపురేఖలు మారిపోయాయి.

ప్రజల చెంతకే పాలన

చాపాడు మండల వ్యాప్తంగా 15 చోట్ల రూ.6.45 కోట్లతో గ్రామ సచివాలయాలను నిర్మించారు. కేవలం నాలుగేళ్ల వ్యవధిలో సచివాలయ భవనాలను పూర్తి చేశారు. 2019 నుంచే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మండల వ్యాప్తంగా 15 సచివాలయాలలో 22 పంచాయతీల ప్రజలకు ప్రభుత్వ పరమైన అన్ని రకాలైన సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం 15 చోట్ల సచివాలయ భవనాలు పూర్తయ్యాయి. ఎలాంటి ప్రభుత్వ సేవలైనా గ్రామాల్లో అందుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన వైద్యం

ప్రతి మండలానికి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుతో మండల వ్యాప్తంగా ప్రజలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలు అందుతున్నాయి. 24గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. మండలంలోని నక్కలదిన్నెలో రూ.2.40 కోట్లతో పీహెచ్‌సీని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఇదే క్రమంలో మండల కేంద్రమైన చాపాడులోని పీహెచ్‌సీని రూ.36 లక్షలతో నాడు–నేడు ద్వారా ఆధునీకరించారు.

అందుబాటులో రైతు భరోసా కేంద్రాలు

మండల వ్యాప్తంగా 15 గ్రామ సచివాలయాల పరిధిలో రైతు భరోసా కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉన్నాయి. రూ.3.35 కోట్లతో 14 గ్రామ సచివాలయ భవనాలు నిర్మాణాలు పూర్తి చేసుకోగా, ఒక చోట్ల అద్దె భవనంలో రైతు భరోసా కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, పంటల నమోదుతో పాటు వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాలైన రైతు సేవలు అందిస్తున్నాయి.

ప్రయాణం సులభతరం

మండల వ్యాప్తంగా రహదారులు మహర్దశ పట్టుకుంది. అల్లాడుపల్లె–చిన్నగురువళూరు రోడ్డును రూ. 2.50 కోట్లతో నిర్మించారు. చియ్యపాడు–గుంతచీపాడు, రామసుబ్బమ్మకొట్టాలు–వెదురూరు, ఓబాయపల్లె–కల్లూరు, చాపాడు–వెదురూరు, రాజకొట్టాలు–గాంధీనగరం, చియ్యపాడు రోడ్డు, గుంతచీపాడు–టీఓవపల్లె, మార్గాల్లో కోట్లాది రూపాయలతో కొత్త రోడ్లను వేశారు. నూతన రోడ్ల నిర్మాణంతో ప్రయాణికులు హాయిగా ప్రయాణిస్తున్నారు.

రూ.12 కోట్లతో సీసీ రోడ్లు

మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీలలో సీమెంట్ రోడ్లను నిర్మించారు. రూ.53 లక్షలతో చాపాడులోని నక్కలదిన్నెలో రూ.40 లక్షలతో ఖాదర్‌పల్లెలో నిర్మించారు. ప్రతి గ్రామంలో రూ.20 లక్షలకు పైగా నిధులతో సీమెంట్ రోడ్లు నిర్మించారు. దీంతో వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందుల తొలగిపోవటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎత్తిపోతల పథకం ఆధునీకీకరణ

మండలంలోని నక్కలదిన్నె గ్రామ పరిసరాల్లోని 1,600 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.5.56 కోట్లతో ఆధునీకరించారు. పైపులైను వేయటంతో పాటు నాణ్యమైన కుందూనది నుంచి సాగునీటిని ఎత్తిపోతే విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను నిర్మించారు. దీని ద్వారా రైతులకు రెండు కార్ల పంటల సాగుకు సంపూర్ణంగా సాగునీరు అందుతుందని రైతులు సంతృప్తి వ్యక్తం పరుస్తున్నారు.

ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు

మండల వ్యాప్తంగా 15 గ్రామ సచివాలయాల పరిధిలో 15 విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనాలు ఏర్పాటు చేశారు. వీటిలో 7 చోట్ల రూ.20.80 లక్షలతో భవనాలను నిర్మించారు. గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నారు. వ్యాధి తీవ్రతను బట్టి జిల్లా ఆరోగ్య కేంద్రాలను రెఫర్ చేస్తుంటారు. పదిహేను రోజులకు ఒకసారి ఫ్యామిలీ డాక్టర్ వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యాధికారి పరీక్షలు చేస్తున్నారు.



నక్కలదిన్నెలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



లక్ష్మీపేట గ్రామ సచివాలయం



పల్లవోలులో రైతు భరోసా కేంద్రం



రామసుబ్బమ్మకొట్టాలు–వెదురూరు రోడ్డు

అభ్యర్థులు ఎన్నికల నియమాలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న భానుదాస్‌పాల్వే

బద్వేలు అర్బన్: బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పక పాటించాలని ఎన్నికల పరిశీలకులు భానుదాస్‌పాల్వే పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం ఆయా పార్టీల అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ప్రతి బూత్‌కు ఒక ఏజెంట్‌ను నియమించుకోవాలని సూచించారు. ప్రచార సందర్భంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వైషమ్యాలను రెచ్చగొట్టకుండా శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎన్నికల వ్యయానికి సంబంధించి ప్రతి రెండు రోజులకు ఒకసారి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని వ్యయ పరిశీలకులకు నివేదికలు అందజేయాలని కోరారు. సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణ, ఆయా పార్టీల అభ్యర్థులు డాక్టర్ సుధ, ఎన్.డి.విజయజ్యోతి, బొజ్జా రోశన్న, సగిలిగురప్పతో పాటు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు పాల్గొన్నారు.

మైదుకూరు: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని ఎన్నికల అబ్జర్వర్ భానుదాస్ పాల్వే సూచించారు. మంగళవారం మైదుకూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మైదుకూరు అసెంబ్లీకి పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ భానుదాస్ పాల్వే ఎన్నికల చట్టం, వ్యయాలు తదితర అంశాలపై అభ్యర్థులతో చర్చించారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్, ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తున్న తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న రూరల్ సీఐ, కేంద్ర బలగాలు

ప్రొద్దుటూరు క్రైం : మండలంలోని రామాపురం, నరసింహాపురం, కొత్తపేట గ్రామాల్లో రూరల్ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జరగబోయే సార్వత్రి ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయండి



బి.కోడూరు: సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేలు అర్బన్ : చిన్నకేశంపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

బి.కోడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. మంగళవారం మండలంలోని ఐత్రంపేట, అయ్యవారిపల్లె, అయ్యవారిపల్లె ఎస్సీకాలనీలలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. తిరిగి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ మునిరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, పిచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఆదినారాయణరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి గడపకూ లబ్ధి

బద్వేలు అర్బన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి గడపకూ లబ్ధి చేకూరిందని, ఇంతటి గొప్ప పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి అభ్యర్థించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోని చిన్నకేశంపల్లె, పెద్దకేశంపల్లె, చెముడూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి 600కు పైగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. పేదలందరికి పారదర్శకంగా పథకాలు అందించి వారి జీవితాలు మరింత మెరుగుపడాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కుడా చైర్మన్ గురుమోహన్, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, అల్లాబకాష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, జిల్లా కార్యదర్శులు యద్దారెడ్డి, బాబ్జీ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాములు, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం

అట్లూరు: మనకు మేలు చేసే వైఎస్‌జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. కుంభగిరి సచివాలయం పరిధిలోని ఎస్.వెంకటాపురం కాలనీలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. స్థానిక ఎంపీటీసీ సభ్యుడు చిన్నగంగయ్య, సర్పంచ్ గంగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాలకొండు వేణుగోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగన్ ప్రభంజనం

- ఉదయం నుంచే బారులుతీరిన ప్రజలు
- సీఎం సభకు పోటెత్తిన జనం





సభలో ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, సీఎం సభకు హాజరైన ప్రజలు

మైదుకూరు: ముఖ్యమంత్రి పర్యటనతో మైదుకూరులో ఫ్యాన్ స్పీడ్ జోరందుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి జన నీరాజనం పట్టారు. మిట్ట మధ్యాహ్నం మండుటెండను లెక్క చేయకుండా నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పోటెత్తారు. బడుగు బలహీన వర్గాలకు, మైనారిటీలకు అండగా, ఆసరాగా నిలబడేందుకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ కదిలి వచ్చిన ముఖ్యమంత్రికి జనం జేజేలు పలికారు. మైదుకూరులో ముఖ్యమంత్రి మాట్లాడుతున్నంత చేపు హర్షాతిరేకాలు తెలియజేస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు. మేనిఫెస్టోలోని అంశాలు చెబుతున్నప్పుడు ఆమోదం తెలుపుతూ చప్పట్లు సరిచారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతున్నప్పుడు అవును అవును అంటూ ముక్తకంఠంతో ఎలుగెత్తి చాటారు.

58 నెలల్లో మేలు.. 60 నెలల్లో మోసం

మైదుకూరులోని ప్రొద్దుటూరు రోడ్డులో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్లు అధికారంలో ఉన్నాను, మూడుసార్లు ముఖ్యమంత్రి అయ్యాను అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. 60 నెలల్లో మోసం, వెన్నుపోట్లు తప్ప ఏమీ చేయలేదని ఆరోపించారు. పేదలు చంద్రబాబు పాలన గురించి గుర్తుపెట్టుకోవడానికి ఒక్క పథకమైనా ఉందా అని నిలదీశారు.

సీఎం బహిరంగ సభకు తరలిన ప్రజలు

చాపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మైదుకూరులో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సభకు చాపాడు మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివెళ్లారు. మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య, జెడ్పీటీసీ శాంతురాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి పర్యవేక్షణలో మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి ప్రజలు వెళ్లారు. మండలంలోని మదూరులో వినయ్ కుమార్‌రెడ్డి, అన్నవరంలో సురేష్‌రెడ్డి, టీఓపల్లె రవిశంకర్, నీలం, పల్లవోలులో ప్రసాద్, రమణయ్య, చాపాడులో మనోహర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, సీతారామాపురంలో రామోహన్‌రెడ్డి, నక్కలదిన్నెలో మహేశ్వర్‌రెడ్డి, అనంతపురంలో జయరామిరెడ్డి, సీవీ సుబ్బారెడ్డి, వెదురూరులో ఎల్లారెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, వీరారెడ్డి, రాజుపాళెంలో శివ, కుచ్చుపాపలో సుబ్బారెడ్డి, బద్రిపల్లెలో అబ్బిరెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మీపేటలో నారాయణరెడ్డి, కేతవరంలో శంకర్‌రెడ్డి, మొర్రాయిపల్లెలో రామాంజనేయులరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సోమాపురం వెంకటరామిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, సిద్దారెడ్డిపల్లెలో రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, హాజరత్‌రెడ్డి, చియ్యపాడులో రమణారెడ్డి, బాలనరసింహారెడ్డి, విశ్వనాథపురంలో నారాయణరెడ్డి, గుంతచీపాడులో సుబ్బరామిరెడ్డి, మహేష్‌యాదవ్, అల్లాడుపల్లెలో కిషోర్‌రెడ్డి, చిన్నగురువళూరులో శివారెడ్డి, ఎల్లారెడ్డి, రాజువారిపేటలో జయసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, అయ్యవారిపల్లెలో లక్ష్మీరెడ్డి, మాధవరెడ్డి ఆధ్వర్యంలో 22 పంచాయతీల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు సీఎం వైఎస్ జగన్ సభకు వెళ్లారు.



చాపాడు: ద్వారకానగరం నుంచి సీఎం జగన్ సభకు వెళుతున్న ప్రజలు

బి.మఠం మండలంలో..

బ్రహ్మంగారిమఠం: ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం మైదుకూరు నిర్వహించిన బహిరంగసభకు మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే తనయుడు ఎస్.అశోక్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎంరామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సి.నాగేశ్వర్‌రెడ్డి, సింగల్ విండోఅధ్యక్షుడు సుబ్బారెడ్డి ఏర్పాట్లు పూర్తి చేశారు.

సీఎం సభకు తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఖాజీపేట: మైదుకూరులో జరిగిన సీఎం జగన్ సభకు ఖాజీపేట మండలం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఏపీఐబీసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, కడప రీజనల్ ఆర్టీసీ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు వెళ్లారు.

దువ్వూరు: మైదుకూరులో మంగళవారం జరిగిన సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సీఎం సభకు హాజరై సంఘీభావం తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళకొండారెడ్డి, ఎంపీటీసీ కానాల చంద్రహాస్ రెడ్డి, దువ్వూరు ఉపసర్పంచ్ కొట్టె మురళి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ మండల కన్వీనర్ ఇమాంబాషా, సయ్యద్ అతావుల్లా పాల్గొన్నారు.



ఖాజీపేట: సీఎం సభకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన నాయకులు

మైదుకూరు ప్రచార సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ స్వాగతం పలికారు. సీఎం ప్రచార వాహనంపై ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఏపీఐబీసీ డైరెక్టర్ డి.గంగాధర్ రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లాచైర్మన్ మదీనా దస్తగిరి, మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మైదుకూరు జేసీఎస్ కన్వీనర్ బండి నాగేంద్రప్రసాద్ ఉన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం తిరిగి వెళుతున్నప్పుడు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దండు సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి జేష్టా రవి, స్థానిక నాయకులు సొద్దల సురేష్, ఖాదర్, పిల్లి నాగయ్యలను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. బహిరంగ సభలో గల్లా నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, ఏవీ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు రుణపడి ఉంటా

మైదుకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మైదుకూరులో నిర్వహించిన జైత్రయాత్ర సభను విజయవంతం చేసిన ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండుటెండలో సైతం వేలాదిమంది జైత్ర యాత్ర సభలో పాల్గొనడం కార్యకర్తల నిబద్ధతకు ప్రజల అభిమానానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మీద అభిమానంతో వైఎస్సార్ కుటుంబం మీద ఉన్న ప్రేమతో మండుటెండను కూడా లెక్క చేయకుండా సభను విజయవంతం చేశారన్నారు.